133 అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కశింకోట : స్థానిక బీసీ బాయ్స్ హాస్టల్ లో శనివారం బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతి వేడుకలు హాస్టల్ వార్డెన్ పిల్ల నారాయణ రావు ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలు లో,ముఖ్య అతిథులుగా రైల్వే రికార్డు ఆఫీసర్ ఉడిగల నర్సింగరావు అంబేద్కర్ చిత్రపటాన్ని పూలమాలసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మించి దేశ ప్రజలకు అప్పగించిన మహోన్నతమైన నాయకుడు అని అన్నారు. విశ్రాంతి ఎంఈఓ నంబా రమణ మాస్టర్ రెండు సంవత్సరాల 11 నెలలు భారత రాజ్యాంగ నిర్మించి 395 ఆర్టికల్ పొందుపరిచిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్య క్రమంలో, కేజే అంబేద్కర్ శివలంక జగ్గారావు, పావాడ సన్యాసిరావు, కారు ప్రకాష్, మంత్రి కామేశ్వర రావు, దొమ్మేసి సత్యారావు. శివలంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్యంపైనే జగన్ లక్ష కోట్లు లూటీ : బుద్ద నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : మద్యపాన నిషేధం పేరుతో జగన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ చేశారని,కల్తీ మద్యంతో వేల మంది మహిళల మంగళ సూత్రాలను తెంచిన వ్యక్తి జగన్ రెడ్డినని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. జే బ్రాండ్ల ద్వారా దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటెనర్ల ద్వారా ఎన్నికలకు వైసీపీ నాయకులు తరలించారని మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారని, 2020 లో క్రిసిల్ చేసిన సర్వే ప్రకారం ఏపీలో దాదాపు 34.5 శాపం మంది మద్యం సేవిస్తున్నారని తేలిందని, 2021 లో నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వేలో కూడా ఏపీలో దాదాపు 31.4 శాతం మంది మద్యం సేవిస్తున్నారని స్పష్టం అయ్యి ందని, మద్యపాన నిషేధంపై హామీ ఇచ్చిన జగన్ రెడ్డి నేటికీ ఒక్క డీ- అడిక్షన్ సెంటర్ ని కూడా ప్రారంభించలేదని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కానీ తగ్గిన ధాఖలాలు లేవు వని, మద్యం మాఫియా ద్వారా "జె గ్యాంగ్ " లక్ష కోట్లను అప్పనంగా కొట్టేసిందని, జగన్ రెడ్డి లక్షల కోట్లు అవినీతి చేయడం కోసమే మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్లను నిషేధించారని, జగన్ హయాంలో మద్యం బ్లాక్ మార్కెట్‌లో విచ్చలవిడిగా సరఫరా అవుతోందని, మద్యం బ్లాక్ మార్కెట్ అమ్మకాల డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలిపోతుందని, జగన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డి మద్యం వ్యాపారంలో ఆరితేరి పోయారని,ఆయన రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలను నియంత్రిస్తున్నారని, ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి కనుసన్నలోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయని ఎన్నికల సమయంలో అక్రమంగా వైకాపా అభ్యర్థులకు మద్యం సరఫరాకు ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి ప్రణాళికలు రచించారని ఘాటుగా విమర్శించారు. ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డిని విధుల నుంచి తొలగించాలని, నిబంధనలకు విరుద్ధంగా 9 నవంబర్ 2021 న రాత్రికి రాత్రే 312, 313 జీవోలను తీసుకుని వచ్చారని, మద్యం అమ్మకాల మీద వచ్చే ఆదాయాన్ని కూడా జగన్ రెడ్డి మరో ఇరవై ఏళ్లకు తాకట్టు పెట్టారని, అంటే వచ్చే 20 ఏళ్ల వరకు మద్యపాన నిషేధం అమలు కాకుండా చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి ఇటువంటి వ్యక్తిని ఏనాడు చూడలేదని నాగ జగదీశ్ మండిపడ్డారు. జాతీయ, ఆర్ అండ్ బీ రహదారులకు సమీపంలో మద్యం దుకాణాలు ఉండకూడదనే సుప్రీం కోర్టు ఉత్తర్వులను కూడా జగన్ ప్రభుత్వం భేఖాతరు చేసిందని, జగన్ రెడ్డి జే బ్రాండ్ కారణంగా జంగారెడ్డి గూడెంలో 25 మంది మరణించారని, వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి, జగన్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ పోయి ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యంనాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. విలేకరుల సమావేశంలో జనసేన పార్లమెంట్ కమిటీ సభ్యులు శ్రీరామదాసు గోవిందా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొణతాల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి బీజేపీ పార్టీలోకి 25 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - గొలుగొండ : భారతీయ జనతా పార్టీ గొలుగొండ మండల పార్టీ అధ్యక్షుడు చందక గౌరీ నాయుడు ఆధ్వర్యంలో అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ అధ్యక్షతన గొలుగొండ మండలం పాత కృష్ణ దేవి పేట గ్రామము నుండి వైసిపి పార్టీ ఉన్న 25 కుటుంబాలు బిజెపి పార్టీలో చేరికలు జరిగాయని మండల పార్టీ అధ్యక్షుడు చందక గౌడ్ నాయుడు తెలిపారు అలాగే వీరందరికీ సీఎం రమేష్ భారతీయ జనతా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా బిజెపిలో చేరిన వారంతా మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న సీఎం రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అదే విధంగా నర్సీపట్నం నుండి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింతకాయల అయ్యన్నపాత్రుడు విజయానికి కూడా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

వైసీపీలో 20 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో పాత మల్లంపేట పంచాయతీకి చెందిన 20 కుటుంబాలు వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సమక్షంలో పార్టీ కార్యా లయంలో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ లోకి చేరారు ఈ 20 కుటుంబాలు గతంలో పాత మల్లంపేట పంచాయతీలో జరిగిన తెలుగుదేశం పార్టీ శంఖారావం సభలో తెలుగుదేశం పార్టీలో చేరి వారే మళ్లీ వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం విశేషం ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ స్వర్ణ వెంకటగిరి బాబు సచివాలయ కన్వీనర్ కొర్రోపలు పాని సంతానం చీడి గుమ్మల ఉపసర్పంచ్ సత్యనారాయణ సర్పంచులు అధ్యక్షులు నల్లబెల్లి శ్రీనివాసరావు పాత మల్లంపేట ఎంపీటీసీ శ్యామల యమున సీనియర్ నాయకులు పప్పల రమణ పాల్గొన్నారు.

రవీంద్ర భారతి పాఠశాల కిడ్స్ కాన్వకేషన్ కార్యక్రమం

విశాలాంధ్ర - నర్సీపట్నం : పిల్లల మానసిక వికాసానికి ఆనందానికి కిడ్స్ కాన్వకేషన్ వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నళిని ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక శారదానగర్ రవీంద్ర భారతి పాఠశాలలో కిడ్స్ కాన్వకేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి నళిని ప్రసాద్ మాట్లా డారు. నర్సరీ పిల్లలకు ప్రశంస పత్రాల అందించి వారిని ఒకటో తరగతి కి ప్రమోషన్ చేశారు. పిల్లలు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిత, ఏజీఎం మూర్తి, రమ్య, వసంత, వెంకటేష్, పాల్గొన్నారు.

కార్మిక నేత కోన సత్యనారాయణకు ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : రిక్షా కార్మిక సంఘాల నేత కోన సత్యనారాయణకు అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల నేతలు ఘన నివాళులర్పించారు అనకాపల్లి మండలం మూలపేట గ్రామంలో గల కోన సత్య నారాయణ కుమారుడు ఏఐటీయూసీ నేత కోన లక్ష్మణ ఇంటి వద్ద జరిగిన దివంగత కార్మిక నేత కోన సత్యనారాయణ సంతాప సభ కార్యక్రమము జరిగింది. అనకాపల్లి రిక్షా కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ సూదికొండ మాణిక్యాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి వైఎస్ఆర్సిపి శాసనసభ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు దాడి రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి ఐ ఆర్ గంగాధర్ , సమాజ్ వాది పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కోన గురవయ్య శాసనసభ అభ్యర్థి ఉమ్మి వెంకట యాదవ్ సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ సహాయ కార్యదర్శి రాజన దొరబాబు సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం సిఐటియు నేత శ్రీరామ్ వైయస్సార్సిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు , బిజెపి పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొణతాల అప్పలరాజు మూలపేట గ్రామ పెద్దలు చేవ్వకుల ఈశ్వరరావు పలక విష్ణు పలువురు ఎంపీటీసీ లు పలు గ్రామల సర్పంచ్ లు తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ ఒక సాధారణ రిక్షా కార్మికుడిగా జీవితం ప్రారంభించి రిక్షా కార్మిక సంఘ నాయకుడిగా ఎదిగి కార్మిక వర్గం కోసం ఎన్నో పోరాటాలు చేసిన కోన సత్య నారాయణ సేవలు అపూర్వమైనవని ఆయన మరణం కార్మిక వర్గానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మూలపేట గ్రామ ప్రజలు వివిధ ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు.

చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : స్థానిక తాండవ చక్కెర కర్మాగారం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఎస్పి కె.వి. మురళి కృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎస్పీ మురళి కృష్ణ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు డబ్బు, మద్యం, ఇతర ఉచిత కానుకలు పంపిణీ అరికట్టేందుకు చెక్ పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నియమ నిబంధ నలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియ మావళి పాటించాలని, గొడవలు, అల్లర్లకు దూరంగా ఉంటూ గ్రామాల్లో అందరూ సోదర భావంతో మెలగాలని, సార్వత్రిక ఎన్నికల ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా అందరూ సహకరించాలన్నారు. జిల్లా పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటారని, గ్రామాల్లో శాంతి భద్రతలను విఘాతం కలిగించే వ్యక్తులు పట్ల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, నర్సీపట్నం డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఎస్.బి. డీఎస్పీ బి.అప్పారావు, సిఐ పి.అప్పలరాజు పాల్గొన్నారు. అలాగే చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు వద్ద 4 కిలోల గంజాయిని తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేశారు.

ఎస్ఈజెడ్‌లో కార్మిక హక్కులు కాపాడాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి డిమాండ్

విశాలాంధ్ర - పరవాడ : ఎస్ఈజడ్‌లో కార్మిక హక్కులు, కార్మిక చట్టాలను కాపాడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన పరవాడ రాంకి ఎస్ఈజడ్‌లో పర్యటించారు. ఒడిస్సాకి చెందిన 150 మంది కార్మికులు, మహిళలు,చిన్నారులు ఏ విధమైన సౌకర్యాలు లేకుండా తడికెల గుడారాల్లో నివాసం ఉన్నట్లు గుర్తించారు. అనంతరం గనిశెట్టి మాట్లాడారు. రక్షణలేని గుడారాల్లో కార్మికులకు ఉంచడం దుర్మార్గం అన్నారు. కనీస మరుదొడ్లు లేకుండా మహిళలు, చిన్నారులను భద్రత లేని ప్రదేశంలో ఉంచారన్నారు. ఇక్కడ కార్మిక చట్టాలు ఏమాత్రం అమలుకు నోచుకోవడం లేదన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడం లేదన్నారు. పరిశ్రమలను ఆనుకుని కార్మికులను ఉంచడం మంచిది కాదన్నారు. కుటుంబాలను ఇళ్లవద్దే వదిలేసి కొందరు, భార్యా పిల్లలతో మరి కొందరు వలస వచ్చి ఇక్కడ దుర్భరంగా గడుపుతున్నారన్నారు. పగలంతా పనిచేసి ఏ విధమైన సదుపాయాలు లేని ఈ గుడారాల్లో పిల్లలు తల్లులతో కార్మికులు తలదాచుకుంటున్నారన్నారు. మహిళలు, చిన్నారులు ఆరుబయటే మల విసర్జనకు వెళ్తుండటం బాధాకరం అన్నారు. మహిళలకు ఇలాంటి ప్రాంతంలో రక్షణ ఎవరు కల్పిస్తారని గనిశెట్టి ప్రశ్నించారు. గతంలో అచ్యుతాపురం ఎస్ఈజడ్ లో ఓ మహిళపై అత్యాచారం, హత్య చేసిన ఘటనతో నైనా జిల్లా అధికారులు పరిశ్రమల వద్ద ఇలాంటి గుడారాలు ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. స్పెషల్ ఎకనామిక్ జోన్ అంతర్జాతీ యంగా అభివృద్ధి చెందినా పరిశ్రమల వద్ద ఈ విధంగా చిన్నారులు చదువుకి దూరంగా ఉంచడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా డెవలప్మెంట్ కమిషనర్, కార్మిక శాఖ, పోలీస్, రెవెన్యూశాఖలు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తున్నట్లు గనిశెట్టి తెలిపారు.

జనసేన పార్టీలో చేరిన 10 వైసీపీ కుటుంబాలు

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం కొత్తఎల్లవరం గ్రామా నికి చెందిన 10 వైసీపీ కుటుంబాలు శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో సూర్య చంద్ర మాట్లాడుతూ రాష్ట్రం కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేశారన్నారు. రాష్ట్ర భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పవన్ కళ్యాన్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామన్నారు. రానున్న సార్వ త్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడమే లక్ష్యంగా అందరూ పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాల్తేరులో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పాల్తేరు గ్రామ ంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. దివంగత దేవవరపు లోవరాజు కుమారులు, హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పెళ్లి రాట వేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో దేవవరపు వెంకట్రావు, దేవవరపు రాజబాబు, దేవవరపు రాము, దేవవరపు శ్రీనివాస్, కొంకిపూడి మూలయ్య, దేవవరపు బుజ్జి, విశ్వనాధుని వెంకటేష్ , చంద్రబాబు, పారేపల్లి గోవిందు, దేవవరపు బుల్లి బాబు, గోవిందు, తేలుగుంట సూరిబాబు, గానాల మల్లేశ్వరరావు, కొన వీరబాబు, కడింపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

విశాలాంధ్ర - మునగపాక : మండలంలో చూచుకొండ గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం తెలుసుకొని ఎస్సై పీ. ప్రసాదరావు తను బంధంతో దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఐదుగురు అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి 87660 రూపాయలు నగదు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

నక్కపల్లికి చేరుకున్న ఈవీఎంలు

విశాలాంధ్ర - నక్కపల్లి : పాయకరావుపేట నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అవస రమైన ఈవీఎంలను పటిష్ట బందోబస్తు మధ్య శనివారం సాయంత్రం నక్కపల్లికి తీసుకువచ్చారు. ప్రత్యేక వాహనంలో 350 బ్యాలెట్ యూనిట్లు, 350 కంట్రోల్ యూనిట్లు నక్కపల్లికి చేరుకున్నాయి. ఆర్వో కె. గీతాంజలి నేతృత్వంలో నక్కపల్లి జూ.కళాశాల స్ట్రాంగ్ రూమ్ లో బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు,వీవీ పాడ్స్ వున్న బాక్సులను భద్రపరిచారు. రౌండ్ ది క్లాక్ స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ బందోబస్తు వుంటుందని సీఐ విజయ్ కుమార్ చెప్పారు. పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల సమక్షంలో ఈ బాక్సులను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ డీటీ చైనులు, హెచ్ఎటీ సత్యనారాయణ, టీడీపీ, బీజేపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్, కోసూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యాదవులను గుర్తించిన పార్టీలకే మద్దతు ఇస్తాం

మాడుగుల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సన్నిబాబుయాదవ్

విశాలాంధ్ర - మాడుగలు : యాదవ సామాజిక వర్గాన్ని గుర్తించిన పార్టీల వారికి తమ మద్దతు ఉంటుందని చీడికాడ మండల యాదవ సంఘం అధ్యక్షుడు మొల్లి సన్నీ బాబు అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన యాదవుల ఆత్మీయ కలయిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో యాదవులకు తగిన గుర్తింపు లభించుట లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లోనూ యాదవుల వెనుకబడి ఉన్నారని వారిని గుర్తించి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదుగుదలకు సహకరించిన పార్టీలకు తమ మద్దతు ఉంటుందని జిల్లాలో సుమారు మూడు లక్షల పైగా ఉన్నా యాదవ సామాజిక వర్గానికి తగిన గుర్తింపు లభించడం లేదని ఆయన అన్నారు.అలాగే నియోజకవర్గంలో 36 వేల మంది యాదవులు ఓటింగ్ శాతం ఉన్నప్పటికీ మిగతా సామాజిక వర్గాల నుండి అణచివేతకు గురికావలసి వస్తుందని ఆయన అన్నారు. అలాగే ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ఇప్పుటి వరకు పాలక పక్షానికి గాని, ప్రతిపక్ష పార్టీలుకుగాని యాదవులకు న్యాయం చేయాలని ఆలోచన రాకపోవడం శోచనీయమన్నారు. అందుకే త్వరలో యాదవుల సమరభేరి పేరిట మాడుగుల నియోజకవర్గంలో అతిపెద్ద సమావేశం ఏర్పాటు చేసేందుకు దీని కొరకు యాదవులను సమాయుత్తపరిచేందుకు గ్రామ గ్రామాన పర్యటించి అన్ని మండలాల యాదవ సంఘం అధ్యక్షులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఎక్కువమంది యాదవుల్ని సమావేశానికి హాజరయ్యే విధంగా చైతన్యపరిచి రాజకీయంగా తమ సామాజిక వర్గానికి గుర్తింపుని ఇచ్చేందుకు జన సమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ అనకాపల్లి పార్లమెంట్ బీసీవై పార్టీ అభ్యర్థి డాక్టర్ నమ్మి అప్పలరాజు. భారతీయ యాదవ మహాసభ సెక్రటరీ కోన నాగేశ్వరరావు, బి.రమణ, ఉర్రోకుల అప్పారావు, పి.రాజేష్, చల్ల నాయుడు, అప్పలరాజు తదితర మాడుగుల నియోజకవర్గం యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలోకి వెళ్లిన వారంతా టీడీపీ వారే వైసీపీ కార్యకర్తల కాదు

విశాలాంధ్ర - గొలుగొండ : మండలం పాత కృష్ణా దేవి పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన వారే బీజేపీ పార్టీలో చేరారు తప్ప వైసిపి పార్టీ నుంచి ఎవరు జాయిన్ కాలేదని సర్పంచ్ పందిరి సత్య నారాయణ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పి. గిరిబాబు అన్నారు. శనివారం అనకాపల్లి ఉమ్మడి పార్టీల అభ్యర్థి సీఎం రమేష్ సమక్షంలో వారంతా బిజెపిలో చేరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి చేరుతున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు ఒకే ఒక్క గల్ల నూకరాజు తప్ప మిగిలిన వారంతా టిడిపి పార్టీకి చెందిన వారిని వారు పేర్కొన్నారు టిడిపి నుంచి బిజెపిలోకి చేరిన వారిలో కృష్ణ దేవి పేట టిడిపి బూత్ కన్వీనర్ గొర్లి నానాజీ టిడిపి పార్టీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్ వెనుకోటి గోవిందు తో పాటు పాతాళ శంకర్రావు పోలమూరు సత్తిబాబు ఉప్పాడ శేషు కుమార్ సైదాన సాయి పోలిన పనింద్ర ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు డివి సుబ్రహ్మణ్యం రాజు గ్రామ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు పరహాల బాబు వైయస్సార్ పార్టీ నాయకులు ఎం నానాజీ వైఎస్ఆర్సిపి పార్టీ గొలుగొండ మండలం కార్యదర్శి గజ్జలపు అర్జునరావు కార్యదర్శి వత్తాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన రమణ

తల్లిదండ్రులు లేకపోయినా చెక్కుచెదరని ఆత్మ విశ్వాసం

ప్రభుత్వ హాస్టల్లో ఉంటూనే విద్యాభ్యాసం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : తల్లిదండ్రులు లేకపోయినా ఆ బాధను దిగమింగుకొని ఉన్నత చదువులు చదువుకొని విజయ తీరాలకు చేరుకోవాలని తపనతో గవర్నమెంట్ హాస్టల్లో ఉంటూ తాను ఎంచుకున్న లక్ష సాధన కోసం నిరంతరము పరితపిస్తూ ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష ఫలితాలలో 1000 కి 973 సాధించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థి రమణ. ఏఎంఏఎల్ కళాశాలలో ఇంటర్ సెకెండ్ ఇయిర్ విద్య నభ్యసిస్తున్న అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం ఆర్. శివరాంపురం గ్రామానికి చెందిన భర్నికాణ రమణకు ఎంపీసీలో 973/1000 మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. విద్యార్థి రమణ కు తల్లి తండ్రి లేరు. దీంతో గవరపాలెంలో గల బీసీ బాయ్స్ హాస్టల్లో ఉంటూ స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. ఈ విద్యార్థికి చదువుకు అవసరమైన ప్రోత్సాహాన్ని ప్రముఖ హెరీమియో వైద్యులు డాక్టర్ బి. శశిధర్ అందించారు. రమణ ఇంటర్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడంపై డాక్టర్ శశిధర్ స్వయంగా అభినందించారు. రమణకు ఉన్నత చదువులకు అవసరమైన సహాయ సహకారాలు ఇవ్వడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని డాక్టర్ శశిధర్ భరోసా ఇచ్చారు. అలాగే తోటి విద్యార్థులు రమణకు అభినందనలు తెలియజేశారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులతో పాటు వైసీపీ అభ్యర్థులను కూడా ఓడించాలి

విశాలాంధ్ర - కె. కోటపాడు : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోనూ. దేశములోనూ ఎన్డీఏ కూటమి తోపాటు రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వాన్ని అధికారం రాకుండా చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఎం మండల కార్యదర్శి రంగళి ముత్యాల నాయుడు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయము నందు శనివారము సిపిఎం మండల కమిటీ సమావేశము ఆ పార్టీ నాయకులు ఎర్ర దేవుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ముత్యాల నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వము దేశ ప్రజలకు10 సంవత్సరాలుగా తీరని అన్యాయము చేసిందని ఆరోపించారు. అటువంటి దగా కోరు ప్రభుత్వంతో జత కట్టిన టిడిపి. జనసేన. తోపాటు రాష్ట్రంలో ఐదు సంవత్సరాలగా అధికారంలో ఉండి ప్రజలను అన్ని విధాలుగా నాశనము చేసిన వైయస్ఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వము మన రాష్ట్రానికి అన్ని విధాలుగా అన్యాయం చేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయుటకు ప్రయత్నించడము విశాఖకు రైల్వే జోన్ ఇవ్వకపోవడం. పోలవరం నిర్మాణానికి నిధులు ఇవ్వకపోవడం. ప్రత్యేక హోదా విభజన హామీలు నెరవేర్చకపోవడం. ఉత్తరాంధ్ర రాయలసీమ కు ఏడాదికి50 కోట్లు నిధులు ఇస్తామని చెప్పి మోసగించిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైయస్ఆర్ ప్రభుత్వము రాష్ట్రానికి రాజధాని లేకుండా శేషాయని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని విదేశాల్లో ఉన్న నల్లదానాన్ని తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి15 లక్షలు వారి యొక్క అకౌంట్లో వేస్తామని చెప్పి ప్రజలను మోసగించారన్నారు. మోడీ ప్రభుత్వం సి.బి.ఐ. ఈడి. పేరుతో ప్రతిపక్ష పార్టీ నాయకులను అరెస్టు చేస్తుందని అటువంటి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌పై చర్యలు తీసుకోవాలి : సీపీఎం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఎన్డిఎ కూటమి బిజెపి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి కే. లోకనాథం డిమాండ్ చేశారు.ఎన్డిఎ కూటమి అభ్యర్థి సిఎం రమేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చోడవరంలో జిఎస్టీ అధికారులపై తన ప్రతాపం చూపారు. ప్రశాంతమైన అనకాపల్లిలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రచారంలోనే ఈ విధంగా వ్యవహరిస్తే రేపు గెలిస్తే అనకాపల్లి అసాంఘిక శక్తుల నిలయంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఎన్ని వాహనాలకు అధికారుల దగ్గర నుండి పర్మిషన్లు తీసుకున్నారో లెక్కలేదు. మునగపాకలో అధికారులు తనిఖీలో సిఎం రమేష్ చెందిన వాహనాన్ని పర్మిషన్‌లేదని సీజ్ చేశారు. ఇలాంటి పర్మిషన్ లేని వాహనాలు ఎన్ని వున్నాయో తెలియదు. ధన పంపిణీ కూడా విస్తారంగా జరుగుతున్నట్లు ప్రజలు చెబుకుంటున్నారు. యలమంచిలి మండలం సోమలింగపాలెంలో మద్యం పట్టుపడినట్లు వార్తా పత్రికల్లో వచ్చింది. ఇప్పటి వరకు అది ఎవరితో అధికారులు తేల్చలేదు. ఇది కూడా బిజెపి కూటమి అభ్యర్థిదే అనే అనుమానాలు ప్రజల నుండి వ్యక్తమౌతుంది. అభ్యర్థులే ఎన్నికల నియమావళిని పాటించకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేదన్నారు.వెంటనే అధికారులు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ప్రచార వాహనాలకు పర్మిషన్లు వున్నాయో లేదో తనిఖీ చేసి సీజ్ చేయాలి. సౌండ్ సిస్టంకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వున్నాయో లేదో చెక్ చేయాలి. జిల్లా అధికారులు వెంటనే అప్రమత్తమై ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మనువాద, మాఫియా, దోపిడీ పార్టీలను ఓడించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : రానున్న ఎన్నికల్లో మనువాద, మాఫియా, దోపిడీ పార్టీ లను ఓడించాలని, మోడీ పాలన నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించి కోకపోతే దళిత బహుజన జాతులకు భవిష్యత్తు లేదని, సామాజిక బానిసత్వం తప్పదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. పట్టణంలో జరిగిన పార్టీ రాష్ట్ర నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు దళిత బహుజన పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలి పారు. రాష్ట్రంలో దళిత జాతులకు రక్షణ, సోషల్ జస్టిస్ సాధన కోసం దళిత బహుజన పార్టీ ఎన్ని కల్లో పోటీ చేస్తుందన్నారు. ఏప్రిల్ 14 న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పౌర సమాజానికి కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. ఈ సమావేశం లో పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ బాన్న రమేష్, ప్రముఖ న్యాయవాది రాయపాటి శామ్యూల్ జాన్ ధర్మరాజు, పార్టీ జిల్లా ఇంచార్జ్ దువ్వాడ దావీదు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థులతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - చీడికాడ : ఉమ్మడి అభ్యర్థులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి తెలుగుదేశం జనసేన ఉమ్మడి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అత్యధిక విచ్చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తను ఇదే ప్రాంతంలో ఉండి నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తాను గానీ తను ఎక్కడికి వేల్లనన్నారు తమకు ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గంలో హైవే రోడ్లు కోల్డ్ స్టోరేజీ పరిశ్రమలు వంటి వాటిని తీసుకువచ్చి కేంద్ర రాష్ట్ర నిధులతో అభివృద్ధి పథంలో నడిపిస్తావున్నారు వైకాపా పాలనలో నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా అభివృద్ధి కుంటి పడిందన్నారు బూడి ముత్యాలనాయుడు తమకు ఏ విషయంలోనూ సాటి కాదన్నారు కమలం గుర్తుపై ఓటు వేసి సీఎం రమేష్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి పైలా ప్రసాదరావును గెలిపించాలని ఆయన కోరారు పైలా ప్రసాదరావు మాట్లాడుతూ ఈర్ల అనురాధను ఓడించడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు టిడిపి హయాంలో రాష్ట్రభివృద్ధి జరిగిందన్నారు బిజెపి గుర్తు కమలాన్ని టిడిపి సైకిల్ ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఉమ్మడి అభ్యర్థిల గెలుపునకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పివీజి కుమార్ రాయపురెడ్డి కృష్ణ పుట్టా గంగయ్య మేడపురెడ్డి శ్రీనివాస్ గండి ముసలినాయుడు పోతల రమణమ్మ కుచ్చు కళావతి నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట : పట్టణంలోని కరణం గారి వీధిలో వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ధనిశెట్టి బాబురావు, దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, ధనిశెట్టి సత్య మహేష్, కాదా రామకృష్ణ, జొన్నకూటి సూరిబాబు, కేసనకుర్తి సత్తిబాబు, కొసిరెడ్డి నాగసూరి, దక్కుమళ్ల నానాజీ, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.